క్లుప్తంగా

పాఠశాలలో గాంధీ జయంతి వేడుకలు



దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులు

గార: మహాత్మగాంధీ మార్గం అందరికీ ఆదర్శమని కె.మత్స్యలేశం సర్పంచ్ బి.లలిత అన్నారు. స్థానిక బుద్ధా పాఠశాలలో గాంధీ జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు. మహాత్ముని నిబద్ధత, నడవడికపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ బి.ఎర్రన్న ఉన్నారు.

గ్రంథాలయాలతో విజ్ఞానం

ఎచ్చెర్ల క్యాంపస్: గ్రంథాలయాలు విజ్ఞాన సముపార్జనకు దోహదపడతాయని విశ్రాంత డైట్ ప్రిన్సిపాల్, గ్రంథాలయ వ్యవస్థాపకుడు కొత్తకోట అప్పారావు అన్నారు. ఫరీదుపేటలో కొత్తకోట రామలక్ష్మి స్మారక గ్రంథాలయం ఐదో వ్యవస్థాపక దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయాల ప్రాధాన్యతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి మూడు స్థానాలు సాధించిన కొత్తకోట కుమారి, సవలాపురపు జలజాక్షి, గురుగుబెల్లి శ్రావ్యలకు బహుమతులు అందజేశారు. లైబ్రరీ ఇన్‌చార్జి సూర్యనారాయణ, సహాయకుడు అచ్యుతరావు పాల్గొన్నారు.

గుమడాంలో భూసర్వే ప్రారంభం

లావేరు: మండలంలోని గుమడాం గ్రామంలో భూముల రీసర్వేను ఉప సర్పంచ్ దుర్గాసి ధర్మారావు, ఎంపీటీసీ జగ్గరోతు తవిటినాయుడు శనివారం ప్రారంభించారు. అనంతరం డ్రోన్ కెమెరా సిబ్బంది గ్రామంలో భూముల పోటోలు తీశారు. డ్రోన్ కెమెరా ద్వారా వచ్చిన మ్యాప్‌ల ఆధారంగా సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. సచివాలయ కన్వీనర్‌లు ముప్పిడి శ్రీరాములు, నాగం కనకరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, వీఆర్‌ఓ జగన్నాథం, సర్వేయర్ నాగమణి, రైతులు పాల్గొన్నారు.

పిల్లలు శాంతి కాముకులుగా ఎదగాలి



విజేతలతో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: పిల్లలు మానవీయ విలువల్ని పెంపొందించుకుంటూ శాంతి కాముకులుగా ఎదగాలని ఎంజేఎఫ్ ఎంఎస్ఎన్ మూర్తి అన్నారు. లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో శనివారం శ్రీకాకుళంలోని శ్రీఅక్షర స్కూల్లో పీస్ పోస్టర్ కాంటెస్ట్‌ను విద్యార్థులచే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిబద్ధత, క్రమశిక్షణను విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్, స్కూల్ డైరెక్టర్ హరత, ప్రిన్సిపాల్ వెంకట నరసింహమూర్తి, లయన్స్ చైర్‌పర్సన్ బాదాన దేవభూషణరావు, సెక్రటరీ రాంగోపాల్, ట్రెజరర్ శిల్లా మణి పాల్గొన్నారు.

గణపతిని దర్శించుకున్న ఎమ్మెల్యే



లడ్డూను అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: మండలంలోని పాతర్లపల్లి వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. పాతర్లపల్లి వినాయక సేవా సమితి కమిటీ ఆహ్వానం మేరకు వినాయక విగ్రహాన్ని దర్శించుకున్నారు. అనంతరం లడ్డూ వేలం పాటలో పాల్గొన్నారు. వేలంలో ప్రసాదాన్ని దక్కించుకున్న భక్తుడికి లడ్డూను అందజేశారు. లక్కీడ్రా విజేతలకు బహుమతులు అందించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, పార్టీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, గ్రామ పెద్దలు మహంతయ్య, గొర్లె వెంకటేష్, జగ్గరోతు రమణ, మహంతి సత్యనారాయణ, మిండి శ్రీనివాస్, దన్నాన సత్యం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి'

శ్రీకాకుళం పాతబస్టాండ్: పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరూ సమస్యల పరిష్కారానికి సమైక్యంగా పోరాడాలని ఏపీ ఎన్జీవో నాయకులు హనుమంతు సాయిరాం పేర్కొన్నారు. శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయం ముందు ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పల భానుమూర్తి, ఏపీటీఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు మజ్జి మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం



శ్రీకాకుళం రూరల్: విద్యార్థులకు కంటి అద్దాలు అందజేస్తున్న దృశ్యం

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

లావేరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని కేశవరాయునిపాలెం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఎమ్మెల్యే వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ కుటుంబ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో సీఎం జగన్‌మోహనరెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, వైస్ ఎంపీపీ అలుపన రమణమ్మ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు, మురపాక పీహెచ్‌సీ వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

గార: ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. తూలుగు-2 సచివాలయ పరిధిలోని నిజామాబాద్ ప్రాథమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమంలో భాగంగా మూడు విడతలుగా ఇంటి వద్ద సమాచార సేకరణ, వ్యాధి నిర్ధారణ, మ్యాపింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులు అందిస్తారన్నారు. దీర్ఘకాలిక రోగాలకు తగినంత సాయం అందిస్తారన్నారు. రోగులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బి.రమణమూర్తి, తహసీల్దార్ జెన్ని రామారావు, ఎంపీడీవో సంజీవ రమణయ్య, వైద్యాధికారి బి.రమ్య, సర్పంచ్ గంగు పద్మావతి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పీస గోపి, నాయకులు గంగు రామారావు, మార్పు పృధ్వీరాజ్, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, అరవల రామకృష్ణ, తెలుగకోటి అప్పారావు, తాతారావు ఉన్నారు.

ఇంటింటికీ వైద్య సేవలు


ఎచ్చెర్ల క్యాంపస్: ఇంటింటికీ వైద్య సేవలు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. కుప్పిలి-2, బుడగుట్లపాలెం గ్రామ సచివాలయాల పరిధిలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సచివాలయం యూనిట్‌గా వైద్య సేవలు పక్కాగా అందాలన్నారు. షెడ్యూల్ మేరకు వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. ఎంపీపీ మొదలవలస చిరంజీవి, పార్టీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకరరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు అంబటి రాంబాబు, నాయకులు లక్ష్మణరావు, దానేష్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని కళింగ వైశ్యకార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే వైఎస్సార్‌సీపీ ధ్యేయమన్నారు. శ్రీకాకుళం నగరంలోని కాకివీధి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఏడో వార్డు సచివాలయంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరాన్ని నిర్వహించారు. 16 కౌంటర్లను ఏర్పాటు చేశారు. ముగ్గురు వైద్యాధికారులు, ఇద్దరు వైద్య నిపుణుల ఆధ్వర్యంలో 14 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంతోపాటు ఆరోగ్య సంబంధ సమస్యలు ఉన్నవారికి చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ ఓబులేసు శిబిరాన్ని పరిశీలించారు. డాక్టర్ జి.వెంకటరావు పాల్గొన్నారు.

పొన్నాంలో..

శ్రీకాకుళం రూరల్: పొన్నాం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఎంపీపీ అంబటి నిర్మల పాల్గొని మాట్లాడారు. శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐదుగురు వైద్యులు 262 మందికి వైద్య పరీక్షలు చేశారు. 20 మంది విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘు, తహసీల్దార్ ఎన్.వెంకట్రావు, జిల్లా పంచాయతీరాజ్ విభాగపు అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్య, స్థానిక సర్పంచ్ రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు రావాడ మోహన్, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రమౌళి, రుప్ప అప్పలసూరి, నక్క శంకర్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఎచ్చెర్ల క్యాంపస్: వైద్య సేవలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



గార: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ రఘురామ్



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): శిబిరాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ ఓబులేసు



గార: వైద్య పరీక్షలకు హాజరైన ప్రజలు

విద్యార్థుల రక్తదానం

శ్రీకాకుళం కల్చరల్: రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి. లాఠకర్ అన్నారు. స్థానిక డే అండ్ నైట్ కూడలి వద్దగల శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్త సేకరణలో రెడ్‌క్రాస్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా 200 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్రమీనా, రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, ఆదిత్యా కళాశాల అధినేత డాక్టర్ ఎస్.శేషారెడ్డి, డాక్టర్ ఎస్ సుగుణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ బి.వి.ఎస్.ఎల్.నాయుడు, శ్రీకాకుళం డైరెక్టర్ బరాటం శ్రీనివాస చక్రవర్తి, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వి.వి.వేణుగోపాల్, పెంకి చైతన్య, కె.సత్యన్నారాయణ పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

కళాశాల అభివృద్ధికి సమష్టి కృషి

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల అభివృద్ధికి సమిష్టిగా ముందడుగు వేద్దామని, కళాశాల అభివృద్ధి కోసం అందరి సలహాలను తీసుకుందామని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ గుంట తులసీరావు అన్నారు. శనివారం సాయంత్రం కళాశాల కాలేజ్ ప్లానింగ్, డెవలప్‌మెంట్ కౌన్సిల్ (సీపీడీసీ) సమావేశం ప్రిన్సిపాల్ పి.సురేఖ అధ్యక్షన జరిగింది. ఈ సందర్భంగా గత కొన్నేళ్లగా కళాశాల సాధించిన ప్రగతి, విద్యార్థులు సాధిస్తున్న ఫలితాలు, అందుబాటులోకి వచ్చిన కోర్సులు, తాజాగా చేపట్టిన పలు సామాజిక సేవా కార్యక్రమాలను ప్రిన్సిపాల్ సురేఖ వివరించారు. కళాశాలలో ఖేలో ఇండియా ప్రాజెక్ట్ ప్రతిపాదనలను కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ ద్వారా క్రీడామైదానం అభివృద్ధికి బాటలు వేయాల్సిన అవసరాన్ని గుర్తించారు. కళాశాలకు ఎన్ఆర్ఐఎఫ్ ర్యాంకుల్లో మెరుగైన స్థానం రావడానికి తీసుకోవలసిన చర్యలను, ఎన్ఆర్ఐఎఫ్ ద్వారా వచ్చిన నిధులను ఏవిధంగా, ఎక్కడ, ఎట్లా వినియోగించాలి అనే అంశాలను చర్చించారు. సమావేశంలో రెడ్‌క్రాస్ శ్రీకాకుళం జిల్లా చైర్మన్ పి.జగన్‌మోహన్‌రావు, మున్సిపల్ ఇంజినీర్ సుగుణాకరరావు, ఇండస్ట్రీలిస్ట్ అందవరపు ప్రసాద్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ ఎంవీ సత్యనారాయణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఆర్.హరిత, తెలుగు విభాగాధిపతి పీవీ రమణ పాల్గొన్నారు.



చర్చిస్తున్న తులసీరావు, ప్రిన్సిపాల్ సురేఖ, జగన్‌మోహన్‌రావు తదితరులు

పరిశోధనాత్మక విద్యను ప్రోత్సహించాలి

ఎచ్చెర్ల క్యాంపస్: మారుతున్న కాలానుగుణంగా పరిశోధనాత్మక విద్యను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని అనకాపల్లికి చెందిన అజినామోటో బయోఫార్మా సర్వీసెస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కె.వి.విశ్వనాథ్‌రాజు అన్నారు. ఎచ్చెర్లలోని శ్రీవెంకటేశ్వర ఫార్మసీ కళాశాలలో శనివారం హైదరాబాద్‌కు చెందిన ఫార్మసీ టీచర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫార్మసీ టీచర్స్ అవార్డు వేడుక నిర్వహించారు. పరిశోధన, నూతన ఆవిష్కరణల విభాగంలో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి అవార్డులకు ఎంపిక చేసినట్లు చెప్పారు. 2015 నుంచి ఈ సంస్థ అవార్డులను అందజేస్తుందన్నారు. ఏయూ విశ్రాంత ప్రొఫెసర్ కె.వి.రమణ మూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం ఫార్మసీ రంగం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందన్నారు. నాణ్యమైన మందులు తక్కువ ధరకు అందజేసేలా నిరంతరం పరిశోధనలు జరగాలన్నారు. ఉద్యోగం, ఉపాధి లక్ష్యంగా విద్య అందించాలన్నారు. ఫార్మసీ టీచర్స్ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ ఎం.విలియం క్యారీ మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో విశేష కృషి చేస్తున్న వారిని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. శ్రీవెంకటేశ్వర ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.ఈ.వి.నాగోజి, జాతీయ ఫార్మసీ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ ఎస్.ఎల్.ఎన్.ప్రసాద్‌రెడ్డి, డాక్టర్ కె.వెంకటరమణ, మేనేజ్‌మెంట్ సభ్యుడు డాక్టర్ బెండి వెంకటసత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.



ఉత్తమ ఫార్మా టీచర్స్ అవార్డు పొందిన వారితో నిర్వాహకులు

వెల్పురాయిలో పొలంబడి



రైతులుకు సూచనలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

రణస్థలం: సస్యరక్షణ చర్యలు పాటిస్తే వరి పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చని రణస్థలం ఏడీఏ వి.శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని వెల్పురాయి గ్రామంలో వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. వరి పంటలో నీరు తీసి అరబెట్టడం వల్ల పంట ఎదుగుదల వేగంగా ఉంటుందన్నారు. వరిలో పొడ తెగులు, ఆకు ముడత తెగులును క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. యూరియా అధిక మోతాదులో వాడడం వల్లే తెగులు, పురుగు పడుతుందన్నారు. ఎకరాకు 75 కేజీల యూరియా మూడు విడతలుగా వాడాలని సూచించారు. ఏవో డి.విజయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అరసవల్లి: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 11 కేవీ లైన్ మరమ్మతులు చేపడుతున్నందున ఆదివారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఈఈ బయ్యన్నాయుడు, డిప్యూటీ ఈఈ రాంబాబు శనివారం తెలిపారు. బలగ, హడ్కో కాలనీ, పొందర వీధి, ఆర్.కె.నగర్, హాస్పటల్ రోడ్ ఏరియా తదితర ప్రాంతాలకు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరాను నిలిపి వేస్తామని.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

యువతి అదృశ్యం

శ్రీకాకుళం క్రైమ్: నగరంలోనిని దమ్మలవీధికి చెందిన యువతి అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందిందని ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ ఎస్సై గణేష్ శనివారం తెలిపారు. పట్టణంలోని ఓ ప్రైవేటు డిగ్రీ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న తమ కుమార్తె శుక్రవారం ఉదయం ఏడు గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదని యువతి తల్లి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పట్టుబడిన జూదరులు

శ్రీకాకుళం క్రైమ్: నగరంలోని బాదుర్లపేట సమీపంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోనికి తీసుకున్నట్లు ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ ఎస్సై గణేష్ తెలిపారు. వీరి వద్ద నుంచి 33,460 రూపాయలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు శనివారం చెప్పారు.

సమరయోధుల త్యాగాలు మరువలేనివి

శ్రీకాకుళం న్యూకాలనీ: భారతావనికి స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన సమరయోధుల త్యాగాలను జాతి యావత్తు మరవలేదని శ్రీకాకుళంలోని హయతీనగరంలో ఉన్న మహాత్మా జ్యోతిభాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జి.స్వరాజ్యలక్ష్మి అన్నారు. ఆజాద్ కా అమృత్ మహోత్సవాల్లో శనివారం మేరీమట్టి: మేరాదేశ్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు విద్యార్థినులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా భరతమాత వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ స్వరాజ్యలక్ష్మి

రాష్ట్రస్థాయి పోటీలకు శాస్త్రులపేట విద్యార్థులు

శ్రీకాకుళం రూరల్: ఆంధ్రప్రదేశ్ మహాత్మాజ్యోతి భాపూలే వెనుకబడిన తరగతులు సంక్షేమ గురుకుల పాఠశాల (బాలురు) శాస్త్రులపేటకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికయ్యారు. గత నెల 25న జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కోడిరామ్మూర్తి స్టేడియంలో క్రీడా పోటీల్లో 22 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ జల్లు లక్ష్మణమూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

3 నుంచి వైద్య శిబిరాలు

రణస్థలం: ఈ నెల 3వ తేదీ నుంచి మండలంలోని 26 గ్రామ సచివాలయాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలను నిర్వహించనున్నామని ఎంపీడీఓ రమణమూర్తి శనివారం తెలిపారు. మండలంలోని కృష్ణాపురం గ్రామ సచివాలయంలో రావాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులతో సమావేశం నిర్వహించారు. 3న కృష్ణాపురంలో, 4న చిల్లపేటరాజాంలో, 5న తెప్పలవలసలో, 6న పైడిభీమవరం-2లో, 7న ఎర్రవరంలో, 9న పిషిణిలో, 10న కొచ్చెర్లలో, 11న పైడిభీమవరం-1లో, 12న రణస్థలం-1లో, 13న కోటపాలెంలో, 16న దేరసాంలో, 17న జే.ఆర్.పురం-1లో, 18న కొవ్వాడ మత్స్యలేశంలో, 19న జే.ఆర్.పురం-2లో, 20న కోష్టలో, 21న కొండములగాంలో, 24న బంటుపల్లిలో, 25న నారువలో, 26న వల్లభరావుపేటలో, 27న జీరుపాలెంలో, 28న అర్జునవలసలో, 30న అల్లివలసలో, 31న వెల్పురాయిలో, నవంబర్ 1న మరువాడలో, 2న రణస్థలం-2లో, 3న సంచాం గ్రామ సచివాలయ పరిధిలో వైద్య శిబిరాలు ఉంటాయన్నారు.

రావాడ, పాతర్లపల్లి వైద్యులు పర్యవేక్షిస్తారన్నారు. మహంతిపాలెం, కృష్ణాపురం సర్పంచ్‌లు గొర్లె అప్పలనర్సునాయుడు, కంబపు రామిరెడ్డి, ఎంపీటీసీ చినరామినాయుడు, మండల పరిషత్ ఏవో ధనుంజయరావు, రావాడ ఆస్పత్రి వైద్యుడు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

వెంకన్నకు పూజలు

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతీపేటలోని నారాయణ తిరుమల కొండపై వెలసిన వేంకటేశ్వర స్వామికి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సుప్రభాతసేవ, అష్టోత్తరశతనామాలచే భక్తుల గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. అలాగే మొండేటివీధి, చిన్నబజారులోని దూదివారి వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు జరిగాయి.



పూజలందుకుంటున్న వేంకటేశ్వరుడు

ఘనంగా గణేశ్ నిమజ్జనాలు



అరసవల్లిలో సీతారామ లక్ష్మణ ఆంజనేయ వేషధారణ



అమలాపురం వీరనాట్యం



ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురంలో అన్నసమారాధన

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో పూజలందుకున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. దీంతో విగ్రహాలను నిమజ్జనాలకు ఉత్సవ కమిటీ సభ్యులు తరలించారు. నాగావళి నది వరకు ఊరేగించి నదిలో నిమజ్జనం చేశారు.

ఎచ్చెర్ల క్యాంపస్: గణపతి నవరాత్రుల వేడుకల్లో భాగంగా సంతసీతారంపురం, కుశాలపురం, ఎస్ఎంపురం గ్రామాల్లో శనివారం అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరం



అవగాహన కల్పిస్తున్న పారామెడికల్ విద్యార్థినులు

శ్రీకాకుళం అర్బన్: వ్యక్తిగత పరిశుభ్రతతోనే వ్యాధులను దూరం చేయవచ్చని బొల్లినేని మెడిస్కిల్స్ పారా మెడికల్ ద్వితీయ సంవత్సర విద్యార్థినులు అన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా రోటరీ క్లబ్ శ్రీకాకుళం, బొల్లినేని మెడిస్కిల్స్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. మూత్ర సంబంధిత వ్యాధులు, నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రోటరీ క్లబ్ శ్రీకాకుళం అధ్యక్షురాలు గీతా శ్రీకాంత్, కమ్యూనిటీ సర్వీసెస్ చైర్మన్ చిట్టూరి నాగేశ్వరరావు, పాఠశాల హెచ్ఎం రత్నకుమారి, బీఎస్సీ కోఆర్డినేటర్స్ ఎంఎల్ఎన్ స్వామి, వి.రామ్మోహన్, పారా మెడికల్ విద్యార్థినులు పాల్గొన్నారు.